95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ e పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 03 సంచిక 79
శుక్రవారం జూన్ 05, 2026
పేజీలు 8 వెల-5

7013085919
CONSTRUCTION & BUILDERS
Housing Loans|Mortgage Refinancing|Expert Loan Guidance
Fast Approval| Trusted Advice| Personalized Support
#6-1-136/1, baramcompound,
padmadarao nagar, secunderabad

## కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష

# ఎకరాలకు సాగునీరు

### ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ పరిశీలన



**త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు. ఃరాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మక్తల్ మండలం కాట్రేవు పల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ -1 పనులను గురువారం పరిశీలించారు.. పేజి 2లో ▶

## రూ.2 లక్షల విలువైన పరుపులు పర్చి..



దిల్లీలోని ఓ హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో విదేశీయులు సహా 21 మంది మృతి చెందారు. ఆ సమయంలో సమీపంలోనే ఉన్న పరుపుల దుకాణం యజమాని రియాజుద్దీన్ మన్సూరి, అతని కుమారుడు అర్మాన్ సకాలంలో స్పందించకపోయి ఉంటే పరిస్థితి మరింత దిగజారేదే! క్లిష్ట సమయంలో వారు మానవత్వం చాటుకున్నారు. తమ దుకాణంలోని రూ.2 లక్షలకుపైగా విలువైన కొత్త పరుపులను, దుప్పట్లను.. ఘటనాస్థలం వద్ద నేలపై పర్చారు. అక్కడున్నవారూ తలో చేయి వేశారు. దీంతో భవనంలో చిక్కుకున్న అనేక మంది సురక్షితంగా బయటకు దూకగలిగారు."ప్రమాదం గురించి తెలిసిన వెంటనే.. ఘటనాస్థలానికి చేరుకున్నాను. అప్పటికే కింది అంతస్తు మొత్తం మంటల్లో చిక్కుకుంది. పైఅంతస్తుల్లో చిక్కుకున్నవారు.. తాము కిందకు దూకాలా? అని అరుస్తూ ఉన్నారు. దీంతో వెంటనే దుకాణం నుంచి 20-22 పరుపులు, దుప్పట్లు తీసుకొచ్చి భవనం బయట నేలపై పర్చాం" అని 'పీటీఐ'కి అర్మాన్ తెలిపారు.

## పలు కీలక నిర్ణయాలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం



మిగతాది 2లో

## పవన్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు



అమరావతి: పంచాయతీరాజ్ శాఖకు వివిధ విభాగాల్లో వచ్చిన కేంద్ర అవార్డులను ఏపీ మంత్రి వర్గ సమావేశంలో అధికారులు ప్రదర్శించారు. పంచాయతీరాజ్ శాఖకు అవార్డులు రావడంపై ఆ శాఖ అధికారులను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను సీఎం చంద్రబాబు అభినందించారు. అన్ని శాఖలు అత్యుత్తమ పనితీరు కనబరిచేందుకు ఈ అవార్డులను స్ఫూర్తిగా తీసుకోవాలని చంద్రబాబు సూచించారు.

# దేశానికి యువతే ప్రాణం

### యువతను తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటా

- యువతే తన రాజకీయ ప్రయాణానికి ప్రధాన బలం అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.
- జనసేన కార్యకర్తలు ఇప్పుడు సంస్థాగత బాధ్యతలు చేపట్టగల అనుభవం, పరిణితి సంపాదించారని అన్నారు.
- జెన్‌జెడ్ తరం వంశపారంపర్య/కుల రాజకీయాల కంటే జవాబుదారీతనం గల, బలమైన భారత్‌ను నిర్మించే నాయకత్వాన్ని కోరుకుంటోందని చెప్పారు.



తన రాజకీయ ప్రయాణంలో యువత పాత్రను ప్రత్యేకంగా స్మరించుకుంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్.. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 2008లో ప్రజారాజ్యం పార్టీ(పీఆర్‌పీ) యువజన విభాగం 'యువరాజ్యం' కోసం పటిష్ఠమైన యువజన విభాగం నిర్మించాలని ప్రణాళిక చేశానని తెలిపారు. జనసేన పార్టీని స్థాపించి 12 ఏళ్లలో ఎన్నో కష్టాలు, పోరాటాలను అధిగమించిన తర్వాత.. పార్టీ కార్యకర్తలు ఇప్పుడు అనుభవం, పరిణితితో నిండి, సంస్థాగత బాధ్యతలు చేపట్టడానికి, రాజకీయాలు నిర్వహించడానికి, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యువరాజ్యం యువజన విభాగానికి పవన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మిగతాది 2లో

## మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

### నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు

**రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం**
**సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర**
**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రార్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. పేజి 2లో ▶

## హైదరాబాద్‌లో బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. బీటెక్ విద్యార్థి మృతి




హైదరాబాద్: బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బీటెక్ విద్యార్థి మృతిచెందాడు. సికింద్రాబాద్‌లోని జలమండలి కార్యాలయం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడిని గురునానక్ కళాశాలకు చెందిన విశాల్ మదన్‌గా గుర్తించారు. బైక్‌పై జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి ఉప్పల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.



2లో

## చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగిన కేటీఆర్

'ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్ - కాంబినేషన్ సూపర్?'

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

**ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం**
**అఖిలపక్ష భేటీలో కమిటీ ఛైర్మన్ కేశవరావు**



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. పేజి 2లో ▶

## అవయవ మార్పిడి చట్టానికి ఆమోదం

- వివిధ రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే అమలు
- బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం
- భీమిలీ తదితర బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా అమలు
- క్వాంటమ్ వ్యాలీ భూములకు స్టాంపు డ్యూటీ మినహాయింపు
- ఏవియేషన్ పాలసీ-2026కు కేబినెట్ ఆమోదం
- కృష్ణా నది తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు
- ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంపు
- ఎపి కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్ధసారథి



మిగతాది 2లో

# సంపాదకీయం

## నైరాశ్య యువత నవీన తిరుగుబాటు

'మాట మాటకు మందు దూరంలా/ మేం సాగుతాం/ మేం రేగుతాం'.. అంటూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ/ బొద్దింకల జనతా పార్టీ) 'ఝుంఝూనిల షడ్జధ్వానం' చేసింది. సీజేపీ ఒక డిజిటల్ దృగ్విషయం. నిరుద్యోగ యువతను 'పరాన్న జీవులు', 'బొద్దింకలు'తో పోలుస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ప్రజ్వరిల్లిన ఆన్‌లైన్ ధిక్కారమది. కనుకనే అపూర్వ సంచలనం సృష్టించింది. అయితే ఆ సంచలనానికి ప్రతిస్పందనలు చాలావరకు స్పష్టంగా కనిపిస్తున్న ఒక సామాన్య సత్యాన్ని గమనించనే లేదు! సీజేపీ ఒక సంప్రదాయ రాజకీయ పార్టీ కాదు. అది ప్రజానీకం కంటే ఎక్కువా కాదు, తక్కువా కాదు. అది ఒక సమాజమూ కాదు. ఒక గుంపు కూడా కాదు, అదొక భావోద్వేగాల సముదాయం. ఒక ఉద్యమ స్థాయికి చాలా చాలా దూరంగా ఉన్నది. అది కేవలం ఒక ప్రభంజన సందర్భం. ఎటువంటి ప్రభంజనమది? 'ఒక్క క్షణంలో/ మనస్సులో స్మృతి/ తటిన్మణి'పించిన ప్రభంజనమది. 'మతి వికాసిస్తుంది' సందేహం లేదు. అధికార నియంతృత్వ దాడి నుంచి మన ప్రజాస్వామిక గణతంత్రాన్ని కాపాడుకోవాల్సిన కర్తవ్యాన్ని నిర్దేశించడమే కాకుండా అందుకు అవసరమైన సంకల్పశక్తిని సమకూర్చిన ప్రభంజన క్షణమది. అందుకే అది ముఖ్యమైనది. ఎట్టి పరిస్థితులలోనూ కొట్టివేయకూడనిది. అలా చేయడమంటే దేశ రాజకీయ వాస్తవాలను విస్మరించడమే అవుతుంది. ఆ ప్రభంజనం ఒక అల కాదు, ఒక రాజకీయ అంతర్వాహిని, ఆగ్రహ రాజకీయ అంతర్వాహిని (అల అనేది పెద్ద శబ్దంతో, కంటికి కనిపించేదిగా, తాత్కాలికమైనదిగా ఉంటుంది. అది త్వరగా విరుచుకుపడి, అంతరిస్తుంది. అలకు భిన్నంగా అంతర్వాహిని అనేది ఉపరితలం కింద నుంచి ప్రభావం చూపే శక్తిమంతమైన, నిశ్శబ్దమైన, స్థిరమైన కదలిక). ప్రాకృతిక ప్రభంజనాలనే కాదు, రాజకీయ, సామాజిక ప్రభంజనాలనూ పట్టుకోవడమనేది అసాధ్యం. సీజేపీ అనే ప్రభంజనాన్ని నియంత్రించాలనేది ఒక మూర్ఖపు ఆలోచన. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే ఆ ప్రభంజనం దేశ రాజకీయ వాతావరణంలో, పాలనా వ్యవస్థలో ఒక మౌలిక మార్పును ఆశించింది. అటువంటి మార్పును అడ్డుకోవడానికి మొండిగా ప్రయత్నించడం వివేకవంతం కానేకాదు.

భారీ మెజారిటీతో అధికారానికి వచ్చిన ప్రభుత్వాలు తమ పదవీ మధ్యకాలంలో సంక్షోభాల పాలవడం ఒక సాధారణ రాజకీయ పరిణామం. ఊహించని రీతిలో నిరసనోద్యమాలు ప్రజ్వరిల్లి అధికారపు చీకటి కోణాన్ని బహిర్గతం చేస్తాయి. 1973--74లో గుజరాత్, బిహార్ ఉద్యమాలు, 1983లో అసోం ఉద్యమం, 2012లో అన్నాహజారే ఉద్యమం, 2021లో కిసాన్ మోర్చా ఉద్యమం మొదలైనవన్నీ అజేయంగా కన్పించిన ప్రభుత్వాలను సవాల్ చేశాయి.. మార్పును సాధించాయి. ప్రతిపక్షాలు నిస్తేజం కావడంతో విద్యార్థులు, యువజనుల చొరవతో ఆ ఉద్యమాలు నిర్వహించి మార్పులు సాధించారు. ఆశయం దృష్ట్యా కాక్రోచ్ జనతా పార్టీ సంచలనం కూడా తొలి పరిశీలనలో అదే రీతి ఉద్యమంగా కన్పిస్తోంది.

ఈ 'బొద్దింకల' ఉద్యమం అపూర్వ ప్రజా చైతన్యాన్ని సృష్టించడంలో చారిత్రకంగా ఇతర సమాంతర ఉద్యమాల కంటే మరింత ప్రభావశీలమైనది. అయితే ఆచరణీయమైన రాజకీయ ప్రత్యామ్నాయాన్ని ప్రభవింపజేసేందుకు అవసరమైన శక్తిసామర్థ్యాలు దానికి కొరవడ్డాయి. ఎందుకని? ఈ డిజిటల్ ప్రతిఘటనలో పాల్గొన్నవారు చాలావరకు నిజ జీవిత రాజకీయ కార్యాచరణలో పాల్గొనడానికి సంసిద్ధంగా ఉన్న కార్యకర్తలు కారు.

కాక్రోచ్ జనతా పార్టీ ప్రారంభదశలో ఉన్నది. ప్రభావవంతమైన రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సృష్టించగల స్థితికి చాలా దూరంలో ఉన్నది. దానికొక సంస్థాపకుడు ఉన్నాడు. అయితే ఆ వ్యవస్థాపకుడు విధిగా ఒక ఆవశ్యక నాయకుడు కాదు. సీజేపీ అనుయాయుల్లో అత్యధికులు కేవలం ప్రేక్షకులు మాత్రమే. ఆందోళనల్లో అనుభవం లేనివారు. కేవలం ఉత్సాహం ఉంటే సరిపోతుందా? నిజ జీవితంలో రాజకీయ కార్యాచరణ కష్టనష్టాలను భరించి లక్ష్యసాధనకు కడదాకా సాగేందుకు సంకల్పించుకునేవారు ఎంతమంది ఉంటారు? పైగా వారు ఒక అనిర్దిష్ట విరోధికి వ్యతిరేకంగా పరస్పర విరుద్ధమైన ఫిర్యాదులు చేస్తున్నారు. ఉమ్మడిగా ఎదుర్కొంటున్న సమస్యలపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే అవన్నీ ప్రజాస్వామ్య డిమాండ్లు, సందేహం లేదు. పాలకులు వాటిని విస్మరించినప్పుడు (ఇదే జరిగి తీరుతుంది) ఆందోళనకారులు తమ ఉమ్మడి శత్రువును గుర్తిస్తారు. వారి ఫిర్యాదులు ప్రజా డిమాండ్లుగా పరిణమిస్తాయి. సీజేపీ వంటి ప్రతి ప్రజా నిరసనోద్యమపు విశిష్ట లక్షణమది. ఆ ప్రత్యేకతే శక్తిమంతమైన, కార్యసాధక ఉద్యమాల నిర్మాణానికి అవసరమైన ప్రాతిపదికలను నిర్మిస్తుందని అర్జెంటీనా రాజకీయ తత్వవేత్త ఎర్నెస్టో లాక్లా (1935--2014) అన్నారు.

నిరంకుశాధికార తత్వం అంతకంతకూ పెరిగిపోతున్న నేపథ్యంలో దానిని ఎదుర్కొనేందుకు 'సందిగ్ధ చర్య' (డైలమా యాక్షన్) మార్గాన్ని ఎంచుకోవడం సీజేపీకి మరింత విశిష్టతను సమకూర్చింది. నియంతృత్వ పాలకులను అహింసాత్మకంగా ప్రతిఘటించడంలో హాస్యం, ముందుగా ఊహించవీలులేని పద్ధతిని అనుసరించడం చాలా కీలకమని సెర్బియన్ మేధావి, క్రియాశీలి పోపోవిక్ వాదిస్తారు. సోఫియా ఎ.మెక్ క్లెనెన్‌తో కలిసి ఆమె రాసిన 'ప్రాంక్‌స్టర్స్ వర్సెస్ ఆటోక్రాట్స్' అనే పుస్తకం నిరంకుశ ప్రభుత్వాలను ప్రతిఘటించేందుకు ప్రజా నిరసనోద్యమాలు హాస్యాన్ని, సందిగ్ధ చర్యలను ఉపయోగించుకున్న తీరుతెన్నులను విపులంగా వివరించారు. అటువంటి నిరసనోద్యమాలు నిరంకుశ పాలకులను సందిగ్ధంలో పడవేస్తాయి. ఎదుర్కోలేని సంకటాలను కలిగిస్తాయి. ఉద్యమకారుల సందిగ్ధ చర్యలను అనుమతిస్తే పాలకులు బలహీనులుగా కనిపిస్తారు. వాటిని అణచివేసిన పక్షంలో ప్రజల దృష్టిలో క్రూర, అసంబద్ధ పాలకులుగా నిలుస్తారు. సంప్రదాయ ప్రతిపక్షాలు విఫలమైన చోట ఈ వినూత్న నిరసనలు ప్రభావశీలంగా సఫలమవడం కద్దు.

# అవయవ మార్పిడి చట్టానికి ఆమోదం

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఆ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ చట్టం అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. 2011 కేంద్ర చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. అవయవ మార్పిడి ప్రక్రియలో పారదర్శకత, వైద్య సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే అమలులో ఉన్న విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. సుప్రీం కోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భీమిలి, విశాఖపట్నం, శ్రీకాకుళం, చీరాల బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ పాలసీ అమలు చేయనున్నారు. గోవా, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల అనుభవాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే బీచ్ షాక్స్‌లు తెరిచి ఉంచడానికి అనుమతి ఇవ్వనున్నారు. పరిమిత రకాల మద్యం విక్రయాలకు మాత్రమే అనుమతి ఉండనుంది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే తదుపరి విస్తరించే అవకాశం ఉంది. రాజధాని అమరావతి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఏవియేషన్, ఉపాధి, మత్స్యరంగం, పోలవరం, పారిశ్రామిక పార్కులు, పోర్టులు, పర్యాటకం వంటి వివిధ రంగాల్లోని ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేటాయించిన భూమి రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపును ఆమోదించింది. రాష్ట్రంలో రిజర్వాయర్ల కేజ్ కల్చర్ పాలసీ-2025 ముసాయిదాకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. మద్దువలస, యేలేరు రిజర్వాయర్లలో ఫిషిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు కేజ్ కల్చర్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ పాలసీ-2026కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే అగ్రిగోల్డ్ తదితర డిపాజిటర్ల కేసుల పరిష్కారం కోసం 21 పోస్టుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిత్తూరు జిల్లాలో వ్యవసాయ శాఖ భూమిపై సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్ ఏర్పాటుకు 30 ఏళ్ల లీజు ఇవ్వడానికి అనుమతి ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ హామీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కృష్ణా నది తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు టెండర్లకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. రాజధాని అమరావతిలో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. పోలవరం సహా వివిధ ప్రాజెక్టుల పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీలు, కార్పొరేషన్లు, గురుకులాల్లో పని చేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలనే ప్రతిపాదనపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సీపీఎస్ అమల్లోకి రాకముందు ఇచ్చిన నోటిఫికేషన్లలో ఎంపికై.. వివిధ కారణాలతో సీపీఎస్ అమలు తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పింఛను వ్యవస్థ అమలు చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీలో సవరణలకు కేబినెట్ ఆమోదించింది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ ను జులై 1 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేసే ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

# మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

మొదటిపేజీ తరువాయి

లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసి అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

÷ూను వచ్చాక ఏసీబీ ట్రాప్ ఆయిన్న ÷ల్స్ అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్లు రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు.

÷-రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెలించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రోక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

మొదటిపేజీ తరువాయి

ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతామన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ ప్రక్రియ అమరవీరుల ద్వీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.

## కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష

# ఎకరాలకు సాగునీరు

మొదటిపేజీ తరువాయి

ప్యాకేజ్ -1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీదర్, చీఫ్ ఇంజనీరు. ఏ సత్య నారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ హెచ్.టి శ్రీధర్, ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు

# సైకిల్ వినియోగం

జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగించాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగే ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఆ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు సైకిల్‌పై వెళ్లనున్నారు. పర్యావరణ హితమైన సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు, పార్టీ నేతలతోపాటు ప్రభుత్వంలో పని చేసే వారంతా శుక్రవారం సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం. ఈ సందర్భంగా గురువారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆయన ఏమన్నారంటే.. 'రేపు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం. భూమి మన ఇల్లు? ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత. సహజ వనరులను కాపాడుకుంటూ, గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా అందరూ కృషి చేద్దాం. పచ్చదనం పెంపు, ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం. అందులో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న సైకిళ్లు, ఈ -సైకిళ్లపై ప్రయాణిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం. రేపటి నా విశాఖ పర్యటనలో నేను సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను. అంతా సహకరించాలని, మంచి కార్యక్రమానికి కలిసి రావాలని కోరుతున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# దేశానికి యువతే ప్రాణం

మొదటిపేజీ తరువాయి

2005 నుంచి ఇప్పటి వరకు తనను విశ్వసించి అండగా నిలిచిన యువతకు పవన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీ, నిబద్ధత, దేశభక్తి కలిగిన యువతను, చైతన్యవంతమైన నాయకులను తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని పవన్ ప్రతిజ్ఞ చేశారు. నూతన భారత్.. జెన్‌జెడ్ తరం నుంచి అద్భుతమైన నాయకుల ఆవిర్భావానికి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. జెన్‌జెడ్ తరం.. బుజ్జగింపు రాజకీయాలు, వంశపారంపర్య రాజకీయాలు, కుల రాజకీయాలు, విభజన రాజకీయాలు, ప్రాంతీయ రాజకీయాలతో విసిగిపోయిందని అభిప్రాయపడ్డారు. ఈ తరం.. జవాబుదారీతనం గల రాజకీయాలను తీసుకురాగల నాయకుల కోసం ఎదురుచూస్తోందని చెప్పారు. అంతేగానీ, ప్రపంచ వేదికలపై భారత్‌ను బలహీనపరిచే నాయకుల కోసం కాదన్నారు. బలమైన, పటిష్ఠమైన భారత్‌ను నిర్మించగల నాయకుల కోసం జెన్‌జెడ్ యువత ఎదురుచూస్తోందని ఎక్స్ ఖాతాలో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

# రూ.2 లక్షల విలువైన పరుపులు పర్చి..

మొదటిపేజీ తరువాయి

"మృతదేహాలు, క్షతగాత్రుల తరలింపు కోసం బెడ్‌షీట్లు సహా రూ.2 లక్షల సామగ్రి ఇచ్చాం. మానవత్వం కోణంలో అందరూ సమానమే. తోటివారికి సాయం చేయడం నా కర్తవ్యం" అని రియాజుద్దీన్ చెప్పారు. ఈ కుటుంబం దాదాపు నాలుగు దశాబ్దాలుగా హోటల్‌కు ఎదురుగా పరుపుల దుకాణం నడుపుతోంది. పలువురు స్థానికులూ తమవంతు రెస్క్యూ చర్యల్లో పాల్గొన్నారు. వసీమ్ రాజా అనే వ్యక్తి.. క్షతగాత్రులకు సీపీఆర్ చేశారు. తాను ఓ ఆస్పత్రిలో పనిచేస్తున్నానని, ఆ అనుభవంతో సాయం అందించినట్లు ఆయన తెలిపారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి కొంతమంది.. ఘటనాస్థలం నుంచి మృతదేహాలు, క్షతగాత్రులను తరలించారు. ఇదిలా ఉండగా.. విపత్కర పరిస్థితుల్లో మానవత్వం చాటుకున్న రియాజుద్దీన్, అర్మాన్‌లపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇటువంటి గొప్ప పనులను అభినందించాలని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలని నెటిజన్లు కోరారు. అదేవిధంగా వారికి జరిగిన నష్టానికి తగిన పరిహారం చెల్లించాలన్నారు.

# పలు కీలక నిర్ణయాలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుమారు 3 గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో వివిధ అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. కృష్ణా నదీ తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు టెండర్లకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఆంధ్రప్రదేశ్ రిజర్వాయర్ల కేజ్ కల్చర్ పాలసీ-2025 ముసాయిదాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మద్దువలస, ఏలేరు రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ యూనిట్ల ఏర్పాటు ఆమోదం తెలిపింది.

**క్యాబినెట్ నిర్ణయాల్లో మరికొన్ని..**

ఏపీ ఏవియేషన్ పాలసీ-2026కు ఆమోదం

అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేటాయించిన భూముల రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు

మానవ అవయవాల మార్పిడి చట్టం అమలుకు ఆర్డినెన్స్ జారీ ప్రతిపాదనకు ఆమోదం

విశాఖ, చీరాలలో బీచ్ షాక్స్ ఏర్పాటుకు వీలుగా ఎక్సైజ్ పాలసీ మార్గదర్శకాలకు గ్రీన్‌సిగ్నల్

పోలవరం సహా ఇతర సాగునీటి ప్రాజెక్టు పనులకు పరిపాలనా అనుమతుల మంజూరు

హడ్కో నుంచి రూ.300కోట్ల రుణం కోసం ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రభుత్వ హామీ

జులై 1 నుంచి వీబీ-జీ-రాంజీ అమలుకు మంత్రివర్గం ఆమోదముద్ర

పలు సంస్థలకు భూ కేటాయింపులకు అంగీకారం తెలిపిన మంత్రివర్గం

# చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

పాతబస్తీకి వెళ్లినప్పుడు అక్కడి ఇరానీ చాయ్ తాగకపోతే ఆ పర్యటనకు సంపూర్ణత్వమే ఉండదన్నారు కేటీఆర్.? హైదరాబాద్ పాతబస్తీ సంస్కృతికి అద్దం పట్టే ఇరానీ చాయ్ రుచిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ ఆస్వాదించారు. పాతబస్తీ పర్యటనకు వెళ్లిన ఆయన చార్మినార్‌కు ఆనుకుని ఉన్న నిమ్రా కేఫ్?ను సందర్శించారు. కేటీఆర్‌ను కేఫ్? నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఉస్మానియా బిస్కెట్, ఇరానీ చాయ్ రుచిని కేటీఆర్ ఆస్వాదించారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కేటీఆర్ పాతబస్తీ రాకతో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం కేటీఆర్ (ఎక్స్) వేదికగా తన జ్ఞాపకాలను పంచుకున్నారు. "పాతబస్తీకి వెళ్లినప్పుడు అక్కడి ఇరానీ చాయ్ తాగకపోతే ఆ పర్యటనకు సంపూర్ణత్వమే ఉండదు. చార్మినార్ పక్కనే ఉన్న ప్రముఖ నిమ్రా కేఫ్‌ను సందర్శించి, రుచికరమైన ఉస్మానియా బిస్కెట్లు, ఇరానీ చాయ్‌ని ఆస్వాదించాను" అని పేర్కొన్నారు.

# ఇది ఎవరిది....?

**వెంబడించింది ఎవరు...!**
**పారిపోయింది ఎవరు....!!**
**అడ్డుకుంటుంది ఎవరు....!!**
**ఎక్కడి నుంచి వచ్చింది....!!**
**అధికారుల జోక్యం ఎందుకు లేదు...!!**
**ఇకనైనా స్పందిస్తారా లేదా....!!!!!**

**కొత్తగూడెం జూన్ 4 95 న్యూస్**
మాఫియా కొత్త ధోవాలను వెతుకుతూ అధికారులానే అయోమయంలో పడేస్తున్నారు, గాంధీ బొమ్మ సెంటర్ సమీపంలో కొద్దిరోజుల క్రితం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు, భారీ వాహనంలో అనధికారికంగా ఇసుకను తరలించే ప్రయత్నంలో గస్తీ అధికారుల పర్యవేక్షణ భయభ్రాంతులకు గురైన మాఫియా లీడర్లు ఖాళీ స్థలంలో పోసి ఉన్నఫలంగా పరార్ అయిపోయారు, ఉదయం లెగిచిన తర్వాత చుట్టుపక్కల స్థానికులు ఒక్కసారిగా అవాక్కైపోయారు, అక్రమాలకు ఎక్కడ చిక్కుల్లో పడతామో అని అక్రమార్కులు కూడా మాది కాదంటూ చేతులు దులిపేసుకున్నారు,

**అధికారులు చెక్ పెట్టనున్నారా.. లేదా..?**
అనధికార లావాదేవీల కోసం ఏకంగా తెలంగాణ రాష్ట్ర ఆదాయానికి భారీ సమూహ గండి పెడుతున్న అక్రమార్కుల



తీరుకు దమ్మపేట మండల అధికార యంత్రాంగం ఇకనైనా చెక్ పెట్టున్నారా లేదా అన్న సందేహాలు ప్రస్తుతం ఇసుకను డంపింగ్ చేసిన పరిసర ప్రాంత ప్రజల వద్ద నుంచి భారీ గుసగుసలు వినిపిస్తున్నాయి,
ప్రస్తుత సంక్షోజాబాధికుడు ఇటీవలే బదిలీ అయినప్పటికీ ఫ్రెండ్లీ పోలీస్ విధానంపై మండల ప్రజల్లో పూర్తి స్పష్టత పరిణామాలు సమృద్ధినీస్తున్నాయి,
అధికార స్పష్టత నియమకం నిర్వీర్యం చేసి రెండు మాసాలు కావస్తుందని ఇకనైనా పట్టు బిగించి పూర్తిస్థాయి మండల పరిధిలోని అక్రమాలకు కట్టుదిట్టట ఏర్పాటు చేయాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు,
ఎదురులేని సింహంలా గర్జించే ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ దృష్టికి సమాచారం వెళ్లిందా లేదా వెళితే మౌనం ఎందుకు పాటిస్తున్నారు, అన్న సందేహాలు కూడా స్థానిక ప్రజానీకానికి స్పష్టత ఇవ్వలేకపోతున్నాయి, అక్రమార్కులకు అడ్డుకట్ట వేసే రామ్ నరేష్ యాదవ్ అయిన పర్యవేక్షణ చేయాలని, లేకపోతే గతంలో ఆంధ్ర నుంచి ఇసుక రవాణా చేసిన ప్రత్యేక పేరుగాంచిన మండలం గా దమ్మపేట మండలం పేరు ప్రత్యర్థులు పొంది ఉన్న సంగతి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి విధితంగానే తెలిసి ఉన్నది, రెవెన్యూ శాఖ అయినా ఇలాంటి అక్రమార్కులు ఆగడాలకు అడ్డుకట్ట వేసి మండల ప్రజలకు సమన్యాయ పాలన పాటించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు,
క్రిమినల్ కేసులు నమోదు చేసే మైనింగ్ శాఖ ఎందుకు మౌనం పాటిస్తుందో తెలియటం లేదని దమ్మపేట ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు, 12 కంప్యూటర్లతో 18 మంది ప్రత్యేక సిబ్బందిని నియామకం చేసిన మైనింగ్ యంత్రాంగం ప్రస్తుతము పేట, దమ్మపేట మండలంలో నేటి వరకు చర్యలు శూన్యంగానే ఉండటం ఆలోచింపదగ్గ విషయంగా మారింది
నూతన పాలకవర్గ సభ్యులైన దృష్టి సవరించి తన పరిధిలో అక్రమాలు జరగకుండా అడ్డుకట్ట వేస్తారా లేక పాలకవర్గ సభ్యులే అక్రమార్కులకు అండగా నిలబడి దొడ్డిదారిన అక్రమాలు కొనసాగిస్తారా అన్న గుసగుసలు కూడా బహిరంగం అవుతున్నాయి, మండల కేంద్రంలో ఉన్న పాలకవర్గ సభ్యురాలు ప్రత్యేక దృష్టి సవరించి అధికార పార్టీ ప్రలోభంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందిన శాసనసభ్యులకు తీరని మచ్చనే ఉంచుతారా, లేక లెక్క చేయని పరిణామాలు పాల్పడతారా అన్న విషయాలు కూడా రసవత్తరంగా మారాయి,

## బొబ్బిలి బ్రహ్మా కుమారీస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

తేది 4 జూన్ 2026 విజయనగరం జిల్లా బొబ్బిలి బ్రహ్మా కుమారీస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బొబ్బిలి సెంటర్ ఇన్చార్జి దీఖ రాజేశ్వరి అక్కయ్య గారు ఈ కార్య క్రమాన్నీ నిర్వహించి అనేక రకాల మొక్కలను ఆశ్రమం చుట్టూ నాటి వాటి ప్రాముఖ్యతను తెలియచేస్తూ ప్రపంచంలో ప్రకృతి వికృతి గా మారటానికి మరియు వాతావరణము కాలుష్యం గా మారటానికి ముఖ్యకారణం వాతావరణం లో సమతుల్యత లోపిస్తుంది వాతావరణ కాలుష్యాన్ని నివారించటానికి ప్రతి ఒక్కరి బాధ్యత అవసరం ఎంతైనా ఉంది.వాతావరణం లో సమతుల్యతను కాపాడే బాధ్యత మనందరిది గత నాలుగు యుగాలు నుండి ప్రకృతి మనకు ఎంతో సేవ చేసింది. ప్రకృతి లేక పోతే మానవ మనుగడే లేదు మనిషి తన ఆనందం సుఖం కోసం ప్రకృతిని వినాశనం చేస్తున్నారు



ప్రకృతి లేకపోతే మనకు జీవన శైలి లోపిస్తుంది మనిషి తన ఆలోచనలు కర్మలు విషతుల్య మైనవిగా ఉండటం వలన క్రోధావేశాలు ఈర్ష్య ద్వేషాలు తో మానవులు ప్రవర్తించడం వలన ప్రకృతి వికృతి గా మారటానికి వాతావరణము లో కాలుష్యం ఏర్పడటానికి కారణం మనమే. ఈ ప్రకృతి వాతావరణాన్ని మనం రక్షించి ఆరోగ్య కరమైన వాతావరణాన్ని తయారు చేయాలంటే మన లోపల ఉన్న విషతుల్యమైన పంచ వికారాలను త్యజించి సతోప్రధాన గుణాలను ధారన చేయాలంటే రాజయోగ మెడిటేషన్ చాలా అవసరం ఈ రాజయోగ మెడిటేషన్ చేయడం వలన మన లోపల ప్రశాంతత ఏర్పడుతుంది ఈ ప్రశాంతత శక్తి తో బాహ్య వాతావరణాన్ని కాపాడు కోవటానికి బ్రహ్మా కుమారీస్ సంస్థ వారు అన్ని గ్రామాల్లో నగరాల్లో రాజయోగ మెడిటేషన్ నేర్పించి మొక్కలను నాటడం చెట్లను నరకకుండా మంచి శిక్షణ ఉచితంగా ఇవ్వటం చేస్తున్నారు.
ఈ కార్యక్రమానికి నాలుగు గ్రామాల నుంచి లిరాజయోగ మెడిటేషన్ విద్యార్థులు వచ్చి పాల్గొని ఈ కార్య క్రమాన్నీ జయప్రదం చేశారు.

# గ్రామ ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం

**అయినా పూర్ సర్పంచ్ రజిత భాస్కర్ గౌడ్**

**95 న్యూస్ దోమ**
దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన వడ్డే నాగయ్య, గొల్ల బసంతయ్య లు అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆ విషయాన్ని సర్పంచ్ రజిత భాస్కర్ గౌడ్ ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆస్పత్రిలో అయినా ఖర్చులను వడ్డే నాగయ్య 35000 వేల రూపాయలు, గొల్లా బసంతయ్య 30,000 రూపాయలు సర్పంచ్ కోరిక మేరకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి చెక్కులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మెరకు గ్రామ సర్పంచ్ రజిత



భాస్కర్ గౌడ్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ..ఆరోగ్యపరమైన సమస్యలున్న రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన తనను సంప్రదించాలని, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో వైద్యానికి అయ్యే ఖర్చులను సీఎం రిలీఫ్, ఎల్ఓసి రూపంలో అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్ల మానస సాయిలు, వార్డు సభ్యులు మేకల సాయిలు, ఏర్పుల మోహన్, బోయిని అనురాద, ఖదీర్, భీమయ్య, బుసాని వెంకటయ్య, గొల్ల పద్మమ్మ, గోవిందమ్మ, మాజి ఉప సర్పంచ్ వెంకటయ్య, గార్లపల్లి మల్లన్న, బోయిని రఘు, నర్సిములు, చకలి అంజిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట నూతన తహసిల్దార్ బాలలక్ష్మిని సత్కరించిన

**అనంతసాగర్ పాలక సభ్యులు**

**95న్యూస్ చేగుంట ప్రతినిధి జూన్ 4**
చేగుంట మండల్ నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన, బాలలక్ష్మి,ని అనంతసాగర్ గ్రామ పాలక వర్గం సభ్యులు సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబెర్ పత్రిక పాత్రికేయుడు శాలువాతో



మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు మరియు గ్రామంలో సమస్యలపై చర్చించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్ ఉపసర్పంచ్ స్వామి వార్డ్ సభ్యులు శ్రీనివాస్ చిక్కుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్ట్రక్టర్ ,ఆయాల పోస్టులకు దరఖాస్తు లు

**దోమ మండల ఎంఈఓ వెంకట్**

**95 న్యూస్ దోమ**
2026-2027 విద్య సంవత్సరం లో భాగంగా దోమ మండలం దాదాపూర్, దిర్సంపల్లి, బ్రాహ్మణపల్లి, బొంపల్లి, మోత్కూర్, పాఠశాలలో ప్రీ ప్రైమరీ పాఠశాలలను మంజూరు అయినట్లు దోమ మండల విద్యాధికారి వెంకట్ తెలిపారు. ప్రి ప్రైమరీ భోదించుటకు 18 నుండి 44 సంవత్సరం వయస్సు కల్గినవారై ఉండాలి, ఇన్స్ట్రక్టర్, ఆయాలు ఆసక్తి గల మహిళ సభ్యులు సంబంధిత పేర్కొన్న పాఠశాలలో దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తు చేసుకోవడంలో ఏమైనా సందేహం ఉంటే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులునీ సంప్రదించాలి. ప్రిప్రైమరి ఇన్స్ట్రక్టర్ విద్య అర్హత:10వ తరగతి, ఇంటర్, టిటిసి ఉత్తీర్ణులై ఉండాలి. ఆయా పోస్ట్ కి సంబంధించి విద్య అర్హత:7వ తరగతి పాస్ అయి ఉండాలి అని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు అదే గ్రామ పంచాయతీ దోమ మండలం,వికారాబాద్ జిల్లా వాసులై ఉండాలి ఆసక్తి ఉన్న వాళ్ళు శుక్రవారం నుండి జూన్10వరకు దరఖాస్తు చేసుకోవాలని దోమ మండల విద్యాధికారి వెంకట్ తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక

**అనంతసాగర్ గ్రామంలో గ్రామ సభ**




**95న్యూస్ చేగుంట ప్రతినిధి జూన్ 4**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో అనంతసాగర్ గ్రామపంచాయతీలో . ఇట్టి గ్రామ సభకు గ్రామస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు మరియు సర్పంచు పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొననైనది. గ్రామ సభలో ఏడు రకాల విషయాలపై చర్చించి వాటి గురించి తెలుపనైనది వర్షాకాలం సన్నద్ధత సురక్షిత తాగునీరు
ఘన వ్యర్థాల నిర్వహణ
జల సంరక్షణ మన సంరక్షణ మొక్కల పెంపకం వన మహోత్సవం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వరద నిర్వహణ భద్రత
పై అంశాలపై గ్రామ సభలో చర్చించి ప్రత్యేక అవసరాల నిమిత్తం తీర్మానాలు కూడా చేయడమైనది ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీధర్ ఉప సర్పంచ్ స్వామి సెక్రటరీ సునంద రాజ్ ఎం పి ఓ ప్రకాష్ అగ్రికల్చర్ మాదవి అంగన్వాడీ చంద్రకళ ఆశవర్కర్ శ్యామల వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## చేగుంట నూతన తహసిల్దార్ బాలలక్ష్మిని సత్కరించిన

**సోమ్లా తాండ మాజీ సర్పంచ్**



**95న్యూస్ చేగుంట ప్రతినిధి జూన్ 4**
చేగుంట మండల్ నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన, బాలలక్ష్మిని సోమ్లా తాండ మాజీ సర్పంచ్ బిక్య నాయక్ శాలువాతో మర్యాదపూర్వకంగా సత్కరించారు మరియు గ్రామంలో సమస్యలపై చర్చించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిక్య నాయక్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక తో మెరుగైన అభివృద్ధి

**మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్**



**95 న్యూస్ పరిగి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా పరిగి పురపాలక సంఘం లో మెరుగైన అభివృద్ధి పనులు ప్రణాళికయుతంగా చేపట్టడానికి సహాయపడుతుందని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు , 9వ వార్డు, 11వ వార్డు, 17వ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేష్, కౌన్సిలర్లు ఆరిఫ్ పటేల్, అఖిల శ్రీనివాస్, లక్ష్మీ చంద్రయ్య, ఎజాస్, అక్కమ్మ బాలరాజ్, డి.ఎస్.పి శ్రీనివాస్,ఎస్సై మోహన్ కృష్ణ, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రజా ప్రతినిధులు ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్పీకర్ కు శుభాకాంక్షలు తెలిపిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**95 న్యూస్**
తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా భగవంతున్ని వేడుకున్నారు. బడుగు బలహీన వర్గాలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, వర్గాల రాజ్యాధికారం దిశగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేయాలని బీసీ కులాల తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు బేరి



రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (ఆర్టీసీ) ఎంప్లాయ్ లీడర్, మహాత్మ గాంధీ బస్సు స్టేషన్ ఎంప్లాయ్ జె. జంగయ్య యాదవ్, రాజు గౌడ్, కృష్ణ ముదిరాజ్, నాయి బ్రాహ్మణ అశోక్, రజక సంఘం కిషోర్, బీసీ కుల సంఘ నాయకులు పాల్గొని గడ్డం ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## చేగుంట నూతన తహసిల్దార్ బాలలక్ష్మిని సత్కరించిన

**మండల రిపోర్టర్లు**

**95న్యూస్ చేగుంట ప్రతినిధి జూన్ 4**
చేగుంట మండల్ నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన, బాలలక్ష్మిని చేగుంట మండల రిపోర్టర్లు (పాత్రికేయులు) గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు,తహసిల్దార్ బాలలక్ష్మి దీనికంటే ముందు వెల్దుర్తి మండలంలో ఎమ్మార్వోగా సుదీర్ఘ సేవలు



అందించి, బదిలీపై చేగుంట మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేగుంట మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందిస్తానని స్పష్టం చేశారు. మండల ప్రగతిలో మీడియా పాత్ర కూడా కీలకమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల రిపోర్టర్లు అన్నం మహేష్, సూర్య ప్రకాష్, మొహమ్మద్ ముజామిల్, సతీష్, నాగార్జున, శ్రావణ్ కుమార్, చిక్కుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎంయుఎస్ గ్లోబల్ టెక్నాలజి కేంద్రం ప్రారంభం: వెయ్యి మందికి కొత్తగా ఉద్యోగాలు

అమెరికా టెలికాం దిగ్గజం టిఎంయూఎస్ (టి-మొబైల్ యుఎస్) గ్లోబల్ సొల్యూషన్స్ నూతన గ్లోబల్ టెక్నాలజి సెంటర్ ను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం నాడు హైటెక్ సిటీలో ప్రారంభించారు. 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ భారీ టెక్నాలజి సెంటర్ వచ్చే ఏడాది చివరి నాటికి వెయ్యి మంది నిపుణులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది. ఇప్పటికే 450 జిసిసి కేంద్రాలకు నెలవుగా మారిన హైదరాబాద్ ఈ ఆధునిక కేంద్రంతో మరింత గుర్తింపును తెచ్చుకుంటుందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు అన్నారు. తమ ప్రభుత్వం సృష్టించిన అత్యంత అనుకూలమైన ఎకో సిస్టం వల్ల సాంకేతికత, ఇంజనీరింగ్, జీవ విజ్ఞానాల ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణా గ్లోబల్ కంపెనీలను ఆకర్షిస్తోందని ఆయన వివరించారు. విభిన్న రంగాలకు చెందిన



నిపుణులైన మానవ వనరులు అందుబాటులో ఉన్నందున అనేక సంస్థలు తమ నూతన కేంద్రాల ఏర్పాటు, తదుపరి విస్తరణల కోసం ఇక్కడి వస్తున్నాయని శ్రీధర్ బాబు వెల్లడించారు. సెమీకండక్టర్స్, బ్యాంకింగ్/ఫైనాన్స్, రిటైల్, జీవ విజ్ఞానం (లైఫ్ సైన్సెస్), బ్యూటీ రంగాలకు సంబంధించిన జిసిసి కేంద్రాలు ఇక్కడ నుంచి ప్రపంచవ్యాప్తంగా తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయని శ్రీధర్ బాబు చెప్పారు. పలు ఫార్చ్యూన్-500 కంపెనీలు తెలంగాణాలో తమ జిసిసిలు, సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీ-మొబైల్ యుఎస్ అమెరికాలోని అతిపెద్ద వైర్లెస్ నెట్‌వర్క్ ఆపరేటర్లలో ఒకటిగా ఉంది. ఇది 14 కోట్లకు పైగా వినియోగదారులకు సేవలు అందిస్తూ, తదుపరి తరం కనెక్టివిటీ పరిష్కారాలకు అవకాశం కల్పిస్తోంది.

కార్యక్రమంలో సంస్థ గ్లోబల్ సొల్యూషన్స్ వైస్ ప్రెసిడెంట్ చంద్ర గుప్త, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్యమే కాంగ్రెస్ ఆయుధం..సాంస్కృతిక సేనతో గ్రామగ్రామాన పార్టీ బలోపేతం : డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన జిల్లా కమిటీ నూతన పదవుల నియామక పత్రాల అందజేత కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీకి పాట ఒక ఆయుధం. బుర్రకథ, జానపదాలు, వీధి నాటకాల ద్వారా ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను, సోనియమ్మ త్యాగాన్ని, రాహుల్ గాంధీ పోరాటాన్ని చేర్చాల్సిన బాధ్యత సాంస్కృతిక సేనది" అని అన్నారు.

"గత పదేళ్లుగా అణచివేయబడ్డ తెలంగాణ సంస్కృతికి, కళలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పూర్వ వైభవం తీసుకొస్తాం. 6 గ్యారంటీలు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ లాంటి పథకాలను పాటల రూపంలో గడపగడపకు తీసుకెళ్లండి. ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలను మీ కళతో తిప్పికొట్టండి" అని నూతన కమిటీకి మేడమ్ దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాస్ రెడ్డి, కృతిక సేన అధ్యక్షుడు కిన్నెర లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి జానకిరామ్ ( డప్పు రాము), గౌరవ అధ్యక్షులు గోను లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుఅధ్యక్షులు ముత్తుజ, కిన్నెర మణి, సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు లక్ష్మీ ప్రసన్న, సాంస్కృతిక సేన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కళాకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి తో పాటు గంజాయి టాబ్లెట్స్ స్వాధీనం.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నిజాంపేట్ జయ భారతి నగర్ కాలనీ విజేత సూపర్ మార్కెట్ ప్రాంతంలో ఎస్టిఎఫ్ డి టీం గంజాయి, గంజాయి టాబ్లెట్లను పట్టుకున్నారు.

గురు సుమంత్ అనే వ్యక్తి వద్ద 200 గ్రాముల గంజాయి 8 కెన్నాబీస్ టాబ్లెట్స్ ను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒక రాయలేని ఫీల్డ్ ని కూడా స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులో సాయి కృష్ణంరాజు విశాఖపట్నం ప్రాంతానికి చెందిన వ్యక్తి గురు సుమంత్ కు గంజాయిను కెన్నాబిస్ టాబ్లెట్లను తీసుకువచ్చి ఇస్తారనే సమాచారం మేరకు అతనిపై కూడా కేసు నమోదు చేసినట్లు సిఐ ఎస్టిఎఫ్ సిఏ నాగరాజు తెలిపారు.

నిందితుడితో పాటు గంజాయి, కెన్నాబిస్ టాబ్లెట్లను రాయల్ ఎన్ఫీల్డ్ ఎన్ఫీల్డ్ ను కుక్కడపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ నాగరాజు తెలిపారు.

## గంజాయి తోపాటు నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ పట్టివేత..

**రెండు కేసుల్లో 52 మద్యం బాటిళ్లు, 150 గ్రాముల గంజాయి స్వాధీనం.**



మణికొండ ప్రాంతంలోని అల్కపురి టౌన్ టిష్‌లో ఈస్టు గోదావరికి చెందిన వ్యక్తులు గంజాయి, మద్యం బాటిళ్లు అమ్మకాలు జరుపతున్నారనే సమాచారం మేరకు రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుబాష్ చందర్, ఎస్సై అఖిల్ సిబ్బంది కలిసి అనుమానిత వ్యక్తుల ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో 150 గ్రాముల గంజాయిని, 49 మద్యం బాటిళ్లను సత్యనారాయణ అనే వ్యక్తి ఇంట్లో పట్టుకున్నారు. వెంకటేష్ అనే వ్యక్తి వద్ద మరో మూడు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం బాటిళ్లు గోవా, హర్యానా, రాజస్థాన్, ఓరిస్సా రాష్ట్రాలకు సంబంధించనవిగా లభ్యమయినట్లు సీఐ సుబాష్ చందర్ తెలిపారు.నిందితులను, మద్యం బాటిళ్లను గంజాయిని గండిపేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

## కృష్ణానగర్ లో రూ.65 లక్షల వ్యయంతో మురుగునీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కృష్ణానగర్ లో మురుగునీటి సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ జలమండలి ఆధ్వర్యంలో రూ.65 లక్షల వ్యయంతో చేపట్టనున్న సెవరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ప్రారంభించారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పనులను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు..

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

----------------------

## అమీర్‌పేట్‌లో అగ్నిప్రమాదం కారణంగా హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థకు నష్టం జరగలేదు: హెచ్ఎంఆర్ఎల్

అమీర్‌పేట్‌లోని మైత్రివనం సమీపంలో జరిగిన అగ్నిప్రమాదం వల్ల పక్కనే ఉన్న మెట్రో రైలు వ్యవస్థకు ఎలాంటి నష్టం జరగలేదని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ స్పష్టం చేశారు.

మెట్రో రైల్ వ్యవస్థ పూర్తిగా పనిచేస్తోందని, ప్రభావితమైన ఆస్తులపై లోతైన అంచనా వేయడం జరిగిందని ఆయన తెలిపారు.

మెట్రో రైలు సేవలకు ఏ విధంగానూ అంతరాయం కలగలేదని, రైళ్ల కార్యకలాపాలు యథావిధిగా కొనసాగాయని ఆయన పేర్కొన్నారు. దట్టమైన పొగ వల్ల కొంత అసౌకర్యం కలిగినా, మెట్రో రైలు కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం పడలేదన్నారు.

మెట్రో స్తంభాలపై అమర్చిన ప్రకటనల బోర్డుల వినైల్ షీట్లపై మాత్రమే అగ్నిప్రమాదం ప్రభావం ఉందని ఆయన వివరించారు. మెట్రో వ్యవస్థ నిర్మాణాలు, కట్టడాలకు నష్టం జరగలేదని మెట్రో ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు .

## గోపాల్ పూర్ గోరీలను ధ్వంసం చేస్తున్న అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

ఈరోజు గోపాలపురం గ్రామానికి సంబంధించిన దళితుల గోరీలను అధికారులు చెరువు మరమ్మత్తుల పేరుతో ధ్వంసం చేస్తూ ఆనవాలు లేకుండా మట్టి పోస్తూ స్మశాన వాటిక లేకుండా జిల్లా స్థాయి అధికారుల కనుసన్నాలలో గోరీలను ధ్వంసం చేయడం జరిగింది ఇప్పటికీ దాదాపు 450 గోరీల పై మట్టి పోశారు మిగతావి ధ్వంసం చేశారు ఇప్పుడు ఉన్న స్మశాన వాటికను కూడా కూల్చడం కోసం జిల్లా యంత్రాంగం మున్సిపల్ ఇరిగేషన్ రెవెన్యూ యంత్రాంగం మొత్తం కలిసి వంశం చేసే ప్రయత్నాలు చేస్తుంటే దానిని ఆపడం జరిగింది మూడు ఎకరాల స్థలాన్ని గత 100 సంవత్సరాల నుండి వాడుకుంటున్న దళితులు ఇదే ప్రాంతంలో సమాధి చేస్తున్నారు మరియు గిరిజనులు బీసీలు సమాధి చేస్తున్న స్మశాన వాటికను కూడా నామరూపాలు లేకుండా చేసేశారు ఇక్కడ ఉన్న దళితుల సమాధులను కూడా తీసివేయడం కోసం ప్రయత్నాలు చేస్తే చనిపోయిన శవాలని ఎక్కడ పెట్టాలని ప్రజలందరూ ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నారు కనీసం గోరీల స్థలాన్ని కూడా వదలరా మహిళలు శాపనార్థం పెడుతున్నారు ఇది ప్రజా ప్రభుత్వమే నా మా దళితుల దళితుల గోరీలే దొరికినాయా అని ఏడ్చుకుంటూ గొరిల్లా జోలికి వస్తే ప్రాణాలైనా ఇస్తాము కదిలేది లేదని అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీలను ఆపివేసి నిరసన తెలియజేయడం జరిగింది అదే క్రమంలో గుడిష వాసులకు ఇల్లు తొలగించిన స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్స్ సాంక్షన్ చేయాలి చెరువు పూటికే తీయాలి తప్ప మొరం తీయకూడదు డ్రాప్ వాళ్లను చెరువు మధ్యలో కట్టకుండా కట్ట కింది నుండి కట్టాలి కట్ట మధ్యలో తూము ఏర్పాటు చేయాలని నిరసన తెలియజేస్తూ గోపాల్పూర్ కట్టమీదనే కూర్చుని అధికారులు వచ్చేంతవరకు కదలము సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు రేపటినుండి నిరంతరము అనేక రూపాల్లో ఆందోళన చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఇమ్మడి రమేష్ రాజు రాధిక రమేష్ సబిత రమా పద్మ మమత పాల్గొన్నారు

## కృపానిధి కృష్ణవేణి హై స్కూల్‌లో ప్రవేశాలు ప్రారంభం

### నర్సరీ నుంచి పదో తరగతి వరకు అడ్మిషన్లకు ఆహ్వానం

కృపానిధి కృష్ణవేణి హై స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి నర్సరీ నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలు ప్రారంభమైనట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటించింది.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఆధునిక తరగతి గదులు, అనుభవజ్ఞులైనఉపాధ్యాయులు, సౌకర్యవంతమైన విద్యా వాతావరణంతో పాఠశాల కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత శ్రద్ధ అందిస్తూ భావనాత్మక బోధనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.పాఠశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ కృపానిధి పరిడా మాట్లాడుతూ, విద్యా రంగంలో 30 ఏళ్లకు పైగా అనుభవంతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. క్రమశిక్షణ, అంకితభావం, ప్రతిభాభివృద్ధి అనే లక్ష్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

ప్రవేశాల కోసం ఆసక్తి గల తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని యాజమాన్యం సూచించింది. మరిన్ని వివరాల కోసం 9490867070 నంబర్‌ను సంప్రదించాలని కోరింది.

చిరునామా: కృపానిధి కృష్ణవేణి హై స్కూల్, సంగారెడ్డి, తెలంగాణ -- 502001.






## జాతీయ ఐటీడీఏ ఉత్తమ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ కు అవార్డు






ఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన జాతీయ పి ఓ ల కాన్ఫరెన్స్ లో దేశంలోని ఉత్తమ ప్రాజెక్ట్ అధికారిగా అవార్డు అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ , ట్రైబల్ అఫైర్స్ మినిస్ట్రీ సెక్రటరీ రంజన చోప్రా 5లక్షల ప్రోత్సాహక పురస్కారాన్ని భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్, భద్రాచలం అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్ లకు అందజేశారు.గిరిజన మ్యూజియం , భద్రగిరి మార్ట్ , ఉద్దీపకం, ఉద్దీపకం -2 కెరీర్ గైడెన్స్, ఇలవేల్పుల చరిత్ర, క్రీడల ప్రోత్సాహం తదితర కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలుచేసినందుకు ఈ పురస్కారం లభించింది. కాగా ఇప్పటికే 'బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డును' గవర్నర్ చేతుల మీదుగా, 'బెస్ట్ రూరల్ టూరిజం అవార్డును' రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా, ఆదివాసీ వికాస రత్న బిరుదును ఆదివాసీ ఐక్య వేదిక తరుపున అందుకున్న రాహుల్ , ఇప్పుడు జాతీయ స్థాయిలో ఈ అవార్డును అందుకోవడం విశేషం. ఉమ్మడి జిల్లా ఐటీడీఏ ఉద్యోగ,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



కృష్ణా , భీమా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్న, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు లకు మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు పశుసంవర్ధక శాఖ,పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ, మత్స్య శాఖ క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్న శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు

తెలంగాణ ప్రభుత్వ గీత సహకార సంస్థ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ గారు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి,మంత్రులు వీక్షించారు

మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి ఇరిగేషన్ అధికారులు వివరించారు. తర్వాత మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా కాట్రేవుపల్లి లో నిర్మిస్తున్న పంప్ హౌస్ ను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో బీకేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణ రెడ్డి పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# కీసర సర్కిల్‌లో యథేచ్ఛగా అక్రమ కట్టడాలు!

- చిర్యాల, అహమ్మద్‌గూడల్లో 'చీమల పుట్టల్లా' వెలుస్తున్న అదనపు అంతస్తులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్





కీసర సర్కిల్ పరిధిలోని చిర్యాల, అహమ్మద్ గూడా ప్రాంతాలలో అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. అనుమతులకు మించి అదనపు అంతస్తులను నిర్మిస్తూ కొందరు యజమానులు, బిల్డర్లు నిబంధనలను బేఖాతరు చేస్తున్నారు. ఏటా ప్రభుత్వానికి రావాల్సిన లక్షలాది రూపాయల రెవెన్యూ ఆదాయానికి వీరు భారీ గండి కొడుతున్నా.. స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం మౌనం వహించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

చీమల పుట్టల్లా అదనపు కట్టడాలు

స్థానిక సమాచారం ప్రకారం.. చిర్యాల, అహమ్మద్ గూడా గ్రామాల్లో నివాస గృహాలు, వాణిజ్య సముదాయాల నిర్మాణానికి తీసుకున్న అనుమతులు ఒకటైతే, క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణాలు మరొకలా ఉన్నాయి. జీ ప్లస్ వన్, టూ అనుమతులు తీసుకుని.. ఏకంగా మూడు నాలుగు అంతస్తులను నిర్మిస్తున్నారు. ఈ అదనపు కట్టడాలు గ్రామంలో ప్రస్తుతం 'చీమల పుట్టల్లా' వెలుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన ఫీజులు చెల్లించకుండా, అక్రమ మార్గాల్లో పనులు కానిచ్చేస్తుండటంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోంది.

ఫిర్యాదులు చేసినా 'నిమ్మకు నీరెత్తినట్లు'.. "అక్రమ కట్టడాల వల్ల భవిష్యత్తులో డ్రైనేజీ, ట్రాఫిక్, మంచినీటి సమస్యలు వస్తాయని స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఎన్నిసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. అధికారులు కనీసం ఇటువైపు వచ్చి చూడటానికి కూడా ఆసక్తి చూపించడం లేదు."

స్థానిక ప్రజలు

ఈ అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు సర్కిల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ.. సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకోవాల్సిన క్షేత్రస్థాయి అధికారులు.. అక్రమ కట్టడాల వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి చేతులు మారిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఉన్నతాధికారులు స్పందించాలి..

అనుమతులకు మించి జరుగుతున్న ఈ అదనపు కట్టడాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన అదనపు అంతస్తులను కూల్చివేయడంతో పాటు, అక్రమార్కులకు సహకరిస్తూ, ఫిర్యాదులపై స్పందించని స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా కోరుతున్నారు.

## లంబాడీల ఐక్యవేదిక లైవ్ రాష్ట్ర అధ్యక్షులు, బంజారా జాతి ముద్దుబిడ్డ డాక్టర్ రాజకుమార్ జాదవ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్.




లంబాడీల ఐక్యవేదిక లైవ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, అజ్మీర వెంకటేష్, భూక్య మోహన్ నాయక్, వాంకుడోత్ వినోద్, భూక్య కళ్యాణ్, మొదలైన వారు మీ సేవా దృక్పథం, వైద్య పరంగా పేదలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, సమాజ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి, బంజారా జాతి హక్కులు మరియు గౌరవం కోసం మీరు చేస్తున్న నిరంతర పోరాటం అందరికీ ఆదర్శప్రాయం. జాతి సంక్షేమం కోసం మీ అంకితభావం మరెంతో మందికి స్ఫూర్తినిస్తోంది.

మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, విజయాలతో ,నిండి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు మీరు ఎల్లప్పుడూ ప్రజలకు, జాతికి సేవ చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తు మీ సేవలు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ లావుడియా పల్లవి రాజు నాయక్, వెంకటేష్, మోహన్, వినోద్, కళ్యాణ్, వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు.

## భగవాన్ శ్రీ రమణ మహర్షి అందుల వికలాంగుల ఆశ్రమంలో రైస్ బ్యాగులు నిత్యవసర సరుకులు అందించి అందులు ను ఆదు కొని

- మానవత్వం చాటుకున్న సబ్ రిజిస్టర్ చాముండేశ్వరి దేవి!

పట్టణ పరిధిలోని జన్మభూమి రోడ్ లో గల భగవాన్ శ్రీ రమణ మహర్షి అంధులు వికలాంగులు అనాధ బాలల సేవ ఆశ్రమం లో తమ వంతు సహాయంగా ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని సబ్ రిజిస్ట్రార్ చాముండేశ్వరి ఆశ్రమాన్ని సందర్శించి నెలకి సరిపడా రెండు రైస్ బ్యాగులు సరుకులు పళ్ళు ఫలహారాలు



ఆశ్రమం నిర్వాహకులు వెంపాటి అబ్రహం మణిరత్నం కు వితరణగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ చాముండేశ్వరి దేవి,వెంపాటి సూరిబాబు,మాదాసు టైటాస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు వెంపాటి అబ్రహం మణిరత్నం రైస్ బ్యాగులు సరుకులు వితరణగా అందించినందుకు సబ్ రిజిస్టర్ చాముండేశ్వరి దేవికి ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపిన గిరిజన శాఖ ఉప ఇంజనీర్ మధుకర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బానోత్ మంగీలాల్‌కు గిరిజన శాఖ ఉప ఇంజనీర్ మధుకర్ అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన ఆవాసాల్లో ప్రజలకు విద్య, వైద్యం అంశాలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించేలా లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి పేరు సంపాదించాలని ఆయన సూచించారు.

అనంతరం లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు బానోత్ మంగీలాల్‌ను ఉప ఇంజనీర్ మధుకర్ శాలువాతో ఘనంగా సత్కరించి పూల బొకేతో అభినందనలు తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటాలని పిలుపు: మన్ కీ బాత్ కే ఎన్ రాజశేఖర్

- బోకేలు వద్దు మొక్కలే ముద్దు

భూమి, జల, వాయు, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు భూతాపం తగ్గింపు, సకాలంలో వర్షపాతం, వాతావరణ సమతుల్యత సాధించేందుకు ప్రతి ఒక్కరూ చురుకుగా మొక్కలు నాటాలని ప్రకృతి హరిత దీక్షా వ్యవస్థాపక అధ్యక్షులు ప్రకృతి ప్రేమికుడు, సింగరేణియన్ చెందిన కె.ఎన్. రాజశేఖర్ పిలుపునిచ్చారు.

2026 జూన్ 5న జరగనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, పండ్ల గింజలు, మొక్కలు నాటి వాటిని మహా వృక్షాలుగా తీర్చిదిద్దాలని సూచించారు.

ఈ సందర్భంగా మొక్కల పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి ప్రేమికుడు, సింగరేణియన్ భద్రాద్రి



కొత్తగూడెం జిల్లాకు చెందిన కె.ఎన్. రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క అయినా నాటి సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు పచ్చని ప్రపంచాన్ని అందించగలమని తెలిపారు. పరిశ్రమలు, పట్టణీకరణ పెరుగుతున్న ఈ కాలంలో పచ్చదనం తగ్గిపోకుండా కాపాడుకోవడం అత్యవసరమని ఆయన అన్నారు.

ఇక దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్న నరేంద్ర మోదీ తన "మన్ కీ బాత్" కార్యక్రమంలో కూడా మొక్కలు నాటడం, ప్రకృతి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరాన్ని తరచూ ప్రస్తావిస్తున్నారు.

ఈ పర్యావరణ దినోత్సవాన్ని ఒక రోజు కార్యక్రమంగా కాకుండా, నిరంతర ఉద్యమంగా మార్చాలని, ప్రతి ఇంటి ముందు కనీసం ఒక మొక్క పెంచాలని నిర్వాహకులు, పర్యావరణ కార్యకర్తలు కోరుతున్నారు.

## హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీశ్ రావును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



హైదరాబాద్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, ఆయురారోగ్యాలతో పాటు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, హరీశ్ రావు ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడని, ఆయన రాజకీయ ప్రస్థానం ఎంతోమంది యువ నాయకులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుల్లో హరీశ్ రావు ఒకరని కొనియాడారు.

జన్మదిన సందర్భంగా హరీశ్ రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలకు మరింత కాలం సేవలందించేలా భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమలో బండారి లక్ష్మారెడ్డి ఉన్నారు .

## నకిలీ సేల్ డీడ్‌తో భూమి ఆక్రమణ యత్నం.. ఆమీర్ పాషా అరెస్ట్

- నకిలీ సేల్ డీడ్ సృష్టించి భూమి ఆక్రమణకు ప్రయత్నం
- పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం పోలీసుల గాలింపు
- భూ కబ్జాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు: కీసర పోలీసులు

కీసర, జూన్ 4: నాగారం ప్రాంతంలో నకిలీ పత్రాల ద్వారా భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన కేసులో ప్రధాన నిందితుడు ఆమీర్ పాషాను కీసర పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు.

పోలీసుల వివరాల ప్రకారం, నాగారంకు చెందిన కట్కూరి అంజిరెడ్డి ఫిర్యాదు మేరకు 2025 నవంబర్ 6న కేసు నమోదు చేశారు. సర్వే నెం.355లోని తన స్థలాన్ని కిరాయికి తీసుకున్న ఆమీర్ పాషా, ఆ స్థలానికి సంబంధించి నకిలీ లింక్ డాక్యుమెంట్లు, సేల్ డీడ్ సృష్టించి భూమిపై అక్రమ హక్కు సాధించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

దర్యాప్తులో భాగంగా సంబంధిత సబ్-రిజిస్ట్రార్



కార్యాలయాల నుంచి సేకరించిన ధృవీకృత పత్రాల ఆధారంగా, నిందితుడు చూపించిన సేల్ డీడ్ అసలు ఆ భూమికి సంబంధించినది కాదని, వేరే ప్రాంతానికి చెందిన పత్రాన్ని ఫోర్జరీ చేసినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. నకిలీ పత్రాన్ని కోర్టు, రిజిస్ట్రేషన్ అధికారుల ఎదుట నిజమైనదిగా ఉపయోగించినట్లు విచారణలో వెల్లడైంది.

ఈ నేపథ్యంలో ప్రధాన నిందితుడు ఆమీర్ పాషాను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి నకిలీ సేల్ డీడ్ ప్రతిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.

ఈ కేసులో మిగిలిన నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని కీసర ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు తెలిపారు

## పంప్ హౌస్ పనులు వేగవంతం చేయండి

### మక్తల్: పంప్ హౌస్ పనులు వేగంగా పూర్తి చేయాలి:.



పరిధిలో.మక్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్-1 పనులను గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్యాకేజ్ -1లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీట్ పనులను ప్రారంభించి పంప్ హౌస్ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం వెంట మంత్రులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చిట్టెం హౌజ్ అరెస్ట్

**• మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని గృహనిర్బంధం చేసిన పోలీసులు**

నారాయణపేట జిల్లా మక్తల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి సహా పలువురు బిఆర్ఎస్ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. స్థానిక సీఐ రామ్ లాల్ ఎస్సైలు వెంకటేశ్వర్లు ,వై. భాగ్యలక్ష్మి రెడ్డి ల ఆధ్వర్యంలో పోలీసులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి తో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్ ,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు, నాయకులు శివారెడ్డి, బండారి ఆనంద్,ఎడివెల్లి బాలప్ప తదితరులను అరెస్టు చేసి గృహ నిర్బంధం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా పైప్ లైన్ ద్వారా నీటిని తరలించడం కన్నా గ్రావిటీ కెనాల్ ద్వారా నీటిని తీసుకెళ్లాలనే డిమాండ్



తో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకుని ఆందోళన చేస్తారన్న ముందస్తు సమాచారంతో గృహనిర్బంధం చేసినట్లు పోలీసులు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేస్తే తప్ప ఆయా ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళ్లు పెట్టేందుకు భయపడడం చూస్తుంటే బాదేస్తోందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు .ప్రజాస్వామ్యంలో ముందస్తు అరెస్టులు గృహనిర్బంధాలతో ప్రజా సమస్యలను విస్మరించలేరని ఆందోళనలను అడ్డుకోలేరని అన్నారు. గ్రావిటీ కెనాల్ ద్వారా కొడంగల్ కు నీటిని తీసుకు వెళ్లడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు లాభం చేకూరుతుంది తప్ప పైపుల ద్వారా తీసుకెళ్లడం వల్ల ఇక్కడి రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ద్వారా మక్తల్ నియోజకవర్గం లోని ఊట్కూరు తదితర ప్రాంతాల్లో కేవలం 17 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. అదే పాలమూరు రంగారెడ్డి నుండి కొడంగల్ కు నీటిని తరలిస్తే 66 వేల పై చిలుకు ఎకరాలకు సాగునీరిందే అవకాశమున్నప్పటికీ వ్యక్తిగత స్వార్థం రాజకీయ కక్షతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా నీటిని తరలించుకుపోతున్నారని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు .పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా గృహ నిర్బంధం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు .ప్రతిపక్ష నాయకులను పోలీసులతో అడ్డుకునే కన్నా సమస్యల పరిష్కారం పై ముఖ్యమంత్రి దృష్టి సారించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కి హితవు పలికారు.

# గీతంలో ముగిసిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం.

**•అధునాతన భావనలు, బోధనా పద్ధతులపై మూడు రోజుల ఆర్పీడీపీ విజయవంతం.**

'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమం (ఆర్పీడీపీ) హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా ముగిసింది. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని భౌతికశాస్త్ర విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

పాఠశాల, డిగ్రీ స్థాయిలలో భౌతికశాస్త్ర బోధనను మరింత సమర్థవంతంగాతీర్చిదిద్దేం దుకుఈకార్యక్రమాన్నిరూపొందించారు. భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, వినూత్న బోధనా పద్ధతులతోఅనుసంధానించడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ జిజ్ఞాస, భావనాత్మక స్పష్టత, క్రియాశీల అభ్యసనాన్ని పెంపొందించడంపై ప్రధానంగ దృష్టి సారించారు.

దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యాసంస్థలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు పాల్గొన్న ఈ



కార్యక్రమంలో నిపుణుల ఉపన్యాసాలు, ప్రదర్శనలు, ముఖాముఖి చర్చలు నిర్వహించారు. ఆధునిక భౌతికశాస్త్ర భావనలు, ఐసీటీ ఆధారిత బోధనా పద్ధతులు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాలు, సిమ్యులేషన్లు, విద్యార్థుల మూల్యాంకన వ్యూహాలపై పాల్గొన్న ఉపాధ్యాయులకు సమగ్ర అవగాహన కల్పించారు.

కార్యక్రమంలోవిద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ,అయస్కాంతత్వం, అణు వికిరణం, డీఐవై ఫిజిక్స్ కిట్లు, వినూత్న తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మదింపు విధానాలు వంటి సమకాలీన అంశాలపై విస్తృత చర్చ జరిగింది.

మొదటి రోజు గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంత రామకృష్ణ, ప్రొఫెసర్బి.వి.ఆర్. టాటా, ప్రొఫెసర్ జి. రవికుమార్, ఐఐటీ మద్రాస్ పూర్వ ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్, ఐఐఎస్సీ బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ విబోర్ సింగ్, బార్క్ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావుతదితరులు ఉపన్యాసాలు అందించారు. అధునాతన భౌతికశాస్త్ర భావనలు, వాటి వాస్తవ జీవిత అనువర్తనాలు, ప్రయోగశాల ఆధారిత బోధనా పద్ధతులపై వారు వివరించారు.చివరి రోజు నిర్వహించిన ప్రత్యేక సదస్సులో భౌతికశాస్త్ర విద్య, బోధనా పద్ధతులు, అభ్యసన మదింపుపై చర్చించారు. మానూ ప్రొఫెసర్ వనజ, హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్‌కు చెందిన ప్రొఫెసర్ దీపా చారి, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ ఈ సదస్సుకు నాయకత్వం వహించారు. అభ్యాసకుల కేంద్రిత బోధన, అనుభవపూర్వక అభ్యసనం, ఫలితాధారిత మూల్యాంకన విధానాలపై వారు విలువైన సూచనలు చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు తమ అనుభవాలనుపంచుకుంటూ, భౌతికశాస్త్ర బోధనలో ఆధునిక విధానాల అవసరాన్ని నొక్కిచెప్పారు. ప్రముఖ నిపుణులతో ప్రత్యక్షంగా సంభాషించే అవకాశం కల్పించిన గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని భౌతికశాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ జి. సాయిప్రీతి, డాక్టర్ టి. విశ్వం సమన్వయం చేశారు.

# తెలంగాణలో దూసుకుపోతున్న జనసేన పార్టీ..

నారాయణపేట జిల్లా స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో నారాయణపేట మండలం సింగారం అప్పిరెడ్డి పల్లి బోయింపల్లి తండా గ్రామాలకు చెందిన యువకులు గుడిసె నరసింహ ఆధ్వర్యం లో జనసేనపార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేనపార్టీ లో స్వచ్ఛందంగా చేరడం జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేనపార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ హాజరు అయి యువకులకు జనసేనపార్టీ కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు

డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ

తెలంగాణ లో యువత మొత్తం జనసేనపార్టీ వైపు చూస్తోంది మొన్న జరిగిన హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ గారి ప్రెస్ మీట్ చూసాక తెలంగాణ లో పార్టీ పోటీ



చేస్తుంది అని ఆయన ఆదేశాలు ఇచ్చాక తెలంగాణ యువత జనసేనపార్టీ కి ఆకర్షితులు అయితున్నారు ఒక నిజాయితీ గల నాయకుడి అడుగు జాడల్లో ఆయన అభిమానులు వివిధ పార్టీ లలో ఉన్న కూడా జనసేన పార్టీ వైపు చూస్తున్నారు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఈ రోజు పార్టీ కండువా కప్పుకొని పార్టీ లో చేరినవారు

మీకందరికీ పార్టీ అండగా ఉంటుంది అని సామాన్య యువతను రాజకీయ నాయకులుగా తయారు చేయాలని ఆయన పదే పదే చెబుతుంటారు కావున ప్రతి ఒక్కరు పార్టీ లో కి రావాలని డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు

ఈ చేరికల కార్యక్రమం లో నారాయణపేట జనసేన నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి బలరాం డిజి అశోక్ కుమార్ వెంకటేష్ కృష్ణ రాజేష్ మక్తల్ నియోజకవర్గ నాయకులు రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

సింగారం నుండి మారుతీ గౌడ్ మల్లేష్ గౌడ్ నవీన్ గౌడ్ మోనేష్ శీను రమేష్ అప్పిరెడ్డి పల్లి నుండి రాఘవేంద్ర చారి అశోక్ బోయిన్ పల్లి తాండ నుండి

వెంకటేష్ నాయక్

# 108 సేవల మాదిరిగా హరీశ్ రావు సేవలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**•హరీశ్ రావు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం, పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు.**




మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్ రావు జన్మదిన వేడుకలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,సదాశివపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి హరీశ్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. తదుపరి సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు భోజనాలు అందజేశారు.అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్, హరీశ్ రావు సేవలను 108 అంబులెన్స్ సేవలతో పోల్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు హరీశ్ రావు అని కొనియాడారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యలపై అదే స్థాయిలో స్పందించే నాయకత్వం ఆయనదని



పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా హరీశ్ రావు పనితీరును ప్రత్యేకంగాఅభినందించేవారని తెలిపారు.హరీశ్ రావు మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో పాటు మరింత శక్తి, సామర్థ్యాలను దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీటీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, డాక్టర్ శ్రీహరి, మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, వేణుగోపాలస్వామి, సునీల్ జై, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ అవగాహన వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**•హరిత, స్వచ్ఛ పర్యావరణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**•సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలపై ప్రజలకు అవగాహన**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ




దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ అవగాహన వాల్ పోస్టర్లను మెద్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రూపొందించిన పోస్టర్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాల వినియోగం, అలాగే ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026 ప్రకారం వ్యర్థాలను నాలుగు వర్గాలుగా వేరు చేసి రంగుల వారీగా నిర్దేశించిన డస్ట్‌బిన్లలో వేయాల్సిన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించే సందేశాలను పొందుపరిచారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమన్నారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సందేశాలు ప్రతి ఒక్కరికీ చేరేలా ఈ పోస్టర్లను కలెక్టరేట్‌తో పాటు జిల్లా పరిధిలోని అన్ని స్థానిక సంస్థల కార్యాలయాల నోటీస్ బోర్డులపై ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు.

ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాభావాన్ని పెంపొందించి, స్వచ్ఛమైన, హరితమైన, స్థిరమైన పర్యావరణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, మెద్చల్‌కు చెందిన పర్యావరణ ఇంజనీర్ బి. రాజేందర్, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ జి. లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బేరి రామచందర్ యాదవ్



తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా భగవంతున్ని వేడుకున్నారు. బడుగు బలహీన వర్గాలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, వర్గాల రాజ్యాధికారం దిశగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేయాలని బీసీ కులాల తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ "ఆర్టీసీ"ఎంప్లాయ్ లీడర్, మహాత్మ గాంధీ బస్సు స్టేషన్ ఎంప్లాయ్ జె. జంగయ్య యాదవ్, రాజు గౌడ్, కృష్ణ ముదిరాజ్, నాయి బ్రాహ్మణ అశోక్, రజక సంఘం కిషోర్ మరియు బీసీ కుల సంఘ నాయకులు పాల్గొని గడ్డం ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ హాస్టళ్లకు రండి.. భవిష్యత్‌ను బంగారంగా మలుచుకోండి!

జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

ఖమ్మం టౌన్/

ఎస్సీ, బీసీ, ఎస్టీ వసతి గృహాల్లో చేరాలని విద్యార్థులకు పిలుపు -- వాల్ పోస్టర్లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్



జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, బీసీ, ఎస్టీ వసతి గృహాల్లో విద్యార్థులు తప్పనిసరిగా చేరి చదువుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ పిలుపునిచ్చారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ హాస్టళ్ల సౌకర్యాలను వినియోగించుకుని విద్యలో రాణించి, భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ మేరకు తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (టీఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో రూపొందించిన హాస్టళ్ల ప్రవేశాల అవగాహన వాల్ పోస్టర్లను కలెక్టర్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి, విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ హాస్టళ్ల ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు పేద, మధ్యతరగతి విద్యార్థుల అభివృద్ధికి బలమైన వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని హాస్టళ్లలో చేరాలని కోరారు.

విద్యార్థుల్లో అవగాహన పెంచి, ప్రభుత్వ హాస్టళ్లలో ప్రవేశాలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రత్యేకంగా రూపొందించిన వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు దామాల సత్యం,టీఎస్ఎస్ఏ కార్యదర్శి వీవీఎన్ సాయికుమార్తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

"ప్రభుత్వ హాస్టళ్లు -- పేద విద్యార్థుల ప్రగతికి బాటలు" అనే నినాదంతో జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా

## 'బుక్ మై షో'లో గంటకు 40వేల టికెట్స్ బుక్





## త్వరలోనే ఇరుముడి థీమ్ సాంగ్ విడుదల

మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఇరుముడి' నుంచి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చేసింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి ఒక ప్రత్యేకమైన సాంగ్ అప్‌డేట్‌ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా అభిమానుల నుంచి వస్తున్న భారీ రిక్వెస్ట్‌లను పరిగణనలోకి తీసుకుని, ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ 'ఇరుముడి' థీమ్ సాంగ్‌ను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ పాట 'విల్లాది వీరుడు వీర మణికంఠుడు' అనే పవర్‌ఫుల్ అయ్యప్ప స్వామి భక్తి గీతంగా ఉండబోతోందని తెలుస్తుంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, ఇందులో రవితేజ ఒక ఎమోషనల్ తండ్రి పాత్రలో సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. కూతురి కోసం ఒక తండ్రి పడే తపన, మద్యపానానికి దూరమై అయ్యప్ప దీక్ష స్వీకరించి ఆధ్యాత్మిక మార్గంలో సాగే ఒక ఎమోషనల్ అండ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా కథాంశం ఉండబోతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా, బేబీ నక్షత్ర రవితేజ కూతురిగా కీలక పాత్ర పోషిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఆగస్టులో థియేటర్లలోకి రానుంది.




ప్రస్తుతం సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా కనిపిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకొని హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన విషయం తెలిసిందే. రిలీజ్‌కు ముందు నుంచే టికెట్ బుకింగ్స్‌లో జోరు చూపిన చిత్రం విడుదల అనంతరం కూడా అదే కొనసాగిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో'లో 'పెద్ది'కు గంటకు 40వేల టికెట్స్ బుక్ అవుతున్నాయి. 2023లో బుక్‌మై షో ప్రవేశపెట్టిన 'అవర్లీ ట్రెండింగ్' ఫీచర్ తర్వాత.. ఈ 40 వేల మార్క్‌ను దాటిన చిత్రాల జాబితాలో ఇప్పటివరకు మూడు సినిమాలు మాత్రమే ఉన్నాయి. కల్కి 2898 ఏడీ, సలార్, పుష్ప తర్వాత స్థానంలో 'పెద్ది' నిలిచింది. మొదటిరోజే ఈ మార్క్‌ను చేరుకొని రికార్డు సృష్టించింది. కర్ణాటకలో జరిగిన ప్రీమియర్ షోల ద్వారా 'పెద్ది' భారీ వసూళ్లను సాధించి, టాలీవుడ్‌లోని పలు అగ్రహీరోల చిత్రాల రికార్డులను తిరగరాసింది. ప్రీమియర్స్‌లో రూ.3.2 కోట్లు వసూలు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. దీంతో అక్కడ ప్రీమియర్ కలెక్షన్స్ సాధించిన మొదటి తెలుగు సినిమాగా నిలిచింది. గతంలో విడుదలైన 'ఓజీ' (రూ.2.72 కోట్లు), 'రాజా సాబ్' (రూ.2.61 కోట్లు), పుష్ప 2 (రూ.2.55 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్‌గా నిలిచాయి. ముఖ్యంగా 'చికిరి చికిరి' పాట విడుదలైన రెండు వారాలకే 10 కోట్లకు పైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే, ఈ పాట లిరిక్స్‌లో 'సరుకూ సామాన్లు' అనే పదంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో టీమ్ ఈ పదాన్ని మార్చినట్లు తెలుస్తోంది. థియేటర్‌లలో దీనికి బదులుగా 'సొగసు సింగారం' అని చేర్చారని నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఏఆర్ రెహమాన్ సంగీతం హైలైట్‌గా నిలిచింది



## నా మనసంతా పెద్ది చుట్టే తిరుగుతోంది


పొలాచ్చి లో ఉండిపోవడంతో రాలేక పోయా

పెద్ది విజయంపై చిరంజీవి అభినందనలు

తాను షూటింగ్ నిమిత్తం పొల్లాచిలో ఉన్నా తన మనసంతా 'పెద్ది' దగ్గరే ఉందని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' నేడు ప్రేక్షకుల ముందుకువచ్చి విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఒక తండ్రిగా, నటుడిగా తనకెంతో గర్వంగా ఉందంటూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఈసందర్భంగా చిత్రబృందాన్ని అభినందించారు. నేను షూటింగ్ నిమిత్తం పొల్లాచిలో ఉన్నా కూడా నా మనసంతా 'పెద్ది' దగ్గరే ఉంది. గత రెండేళ్లుగా ఈ సినిమా కోసం చరణ్ పడిన కష్టం, పెట్టిన శ్రద్దాసక్తులు అన్నీ దగ్గర నుంచి చూశాను. ఈ రోజు ప్రేక్షకుల ప్రేమ, ప్రశంసలు చూస్తుంటే ఒక తండ్రిగా మాత్రమే కాదు, ఒక నటుడిగా కూడా ఎంతో గర్వంగా అనిపిస్తోంది. 'పెద్ది' పాత్రలో పూర్తిగా లీనం కావడానికి తను అహర్నిశలు చేసిన కృషి, పట్టుదల, నిజాయతీ ప్రతి సన్నివేశంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ కష్టానికి దక్కిన ప్రతిఫలమే ఈ విజయం అని రామ్ చరణ్‌ను చిరంజీవి ప్రశంసించారు. ఇలాంటి అద్భుతమైన కథను రాసి, అంతే అద్భుతంగా తెరపై ఆవిష్కరించిన దర్శకుడు బుచ్చిబాబుకు ప్రత్యేక అభినందనలు. అలాగే తన తొలి చిత్రాన్నే ఇంత భారీ స్థాయిలో, ఎలాంటి రాజీ లేకుండా నిర్మించిన నిర్మాత వెంకట సతీశ్ కిలారుకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నటించిన నా మిత్రుడు, 'కరునాడ చక్రవర్తి' శివరాజ్ కుమార్‌కు, అప్పలసూరి పాత్రలో అద్భుతంగా జీవించిన నా సోదర సమానుడు జగపతిబాబుకు అభినందనలు. అద్భుతమైన పాటలు, హృదయాన్ని కదిలించేలా నేపథ్య సంగీతాన్ని అందించిన ఏఆర్ రెహమాన్‌కు ప్రత్యేక అభినందనలు. ఈ సినిమా విజయంలో భాగమైన జాన్వీ కపూర్ , దివ్యేందుతో పాటు సాంకేతిక నిపుణులందరికీ కంగ్రాట్స్..' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. 'పెద్ది' సాధించిన ఈ ఘన విజయం తెలుగు సినిమాకి గర్వంగా నిలవాలని, మరెన్నో మైలురాళ్లు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## దురంధర్ సరికొత్త రికార్డులు

### మూవీ విజయంపై అంబానీ హర్షం



బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా జియో స్టూడియోస్ నిర్మించిన 'ధురంధర్' ఫ్రాంచైజీ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం సాధించిన అసాధారణ విజయంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ హర్షం వ్యక్తంచేశారు. జియో స్టూడియోస్ సాధించిన విజయాలను అభినందిస్తూ లేఖ రాశారు. 2024లో 'స్త్రీ 2', 2025లో 'ధురంధర్', 2026లో 'ధురంధర్: ది రివెంజ్' చిత్రాలతో జియో స్టూడియోస్ వరుసగా మూడేళ్లపాటు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలను అందించి ఒక అరుదైన మైలురాయిని అందుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జియో స్టూడియోస్ విడుదల చేసిన స్పై యాక్షన్ థ్రిల్లర్స్ 'ధురంధర్', 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ కలెక్షన్లలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణలో సరికొత్త బెంచ్‌మార్క్‌లను క్రియేట్ చేశాయి' అని లేఖలో పేర్కొన్నారు. ఈ సిరీస్‌లో వచ్చిన మొదటి భాగం, భారతీయ సినిమా చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచి సరికొత్త రికార్డు సృష్టించిందని ముకేశ్ అంబానీ తెలిపారు. థియేటర్లలో 15 వారాల పాటు హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించాయన్నారు. ఆ తర్వాత భారీ అంచనాల మధ్య విడుదలైన రెండో భాగం.. మొదటి సినిమా నెలకొల్పిన రికార్డులన్నింటినీ బద్దలు కొట్టిందని తెలిపారు. ఇది తిరుగులేని విజయమని వ్యాఖ్యానించారు. ఈ సినిమాలు రూ.3000 కోట్లకు పైగా వసూళ్లు సాధించి.. మొత్తం దేశ థియేట్రికల్ ఆదాయంలో 40శాతం వాటాను దక్కించుకున్నాయని ప్రశంసించారు.

## ప్రశాంత్ నీల్‌కు ఎన్టీఆర్ బర్త్‌డే విషెస్




ఇండియన్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ నీల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని, అలాగే వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే డ్రాగన్ సినిమాను గుర్తుచేస్తూ.. ఎన్టీఆర్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌లో ఎన్టీఆర్ స్పందిస్తూ.. 'పుట్టినరోజు శుభాకాంక్షలు డైరెక్టర్ గారూ.. మీరు చెప్పే కథలంత గొప్పగా ఈ ఏడాది మీకు సాగాలని కోరుకుంటున్నాను. మన కాంబినేషన్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం, మన భవిష్యత్తు ప్రయాణం కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను ప్రశాంత్ అంటూ ఎన్టీఆర్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ప్రశాంత్ నీల్‌ను ఉద్దేశించి ఎన్టీఆర్ కన్నడ పదం 'అవరే' (గారూ) అని సంబోధించడం ఇరు భాషల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి ఇండస్ట్రీ హిట్ చిత్రాలతో సంచలనం సృష్టించిన ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోయే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం జూన్ 11న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## అమ్మో మలయాళమా..!

"మలయాళ భాష నా దృష్టిలో అందమైన, మధురమైన భాష.. కానీ నాకు ఆ భాష మాట్లాడటం చాలా కష్టమ"ని అంటోంది అందాల తార జాన్వీ కపూర్. వైవిధ్యమైన కథలతో కుర్రకారుని కట్టిపడేస్తున్న నాయిక ఈమె. ప్రస్తుతం అగ్రహీరోల సరసన అవకాశాలు అందుకుంటూ జోరు మీదున్న ఈ భామ.. రామ్‌చరణ్‌తో కలిసి 'పెద్ది'తో తెరపై సందడి చేయడానికి ముస్తాబైంది. ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రానుంది. బుధవారం రాత్రి నుంచే ప్రీమియర్ షోలతో సందడి మొదలైంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. మలయాళ భాష గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "నాకు ఈ భాష పట్ల చాలా గౌరవం ఉంది. కానీ నేను ఇప్పట్లో మలయాళ చిత్రాల్లో నటించలేను. అస్సలు ప్రయత్నించను కూడా. ఎందుకంటే అది నాకు చాలా సవాలుతో కూడిన పని. నాకు తెలుగు, తమిళ భాషలపై మంచి పట్టు ఉంది. తెలుగు చిత్రాలలో పనిచేయడాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. తమిళ పరిశ్రమలో కూడా త్వరలోనే భాగం కావాలని కోరుకుంటున్నా" అని చెప్పుకొచ్చింది జాన్వీ.

